www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 27 నవంబర్ 2023

5

చిత్తూరు

ప్రధానికి ఘనస్వాగతం

- తిరుమలకు చేరుకున్న మోదీ
- అడుగడుగునా నిఘా..
- ఎస్‌పిజి కంట్రోల్‌లో తిరుమల, తిరుపతి
- నేడు శ్రీవారి దర్శనం
- ఘనస్వాగతం పలికిన గవర్నర్, సిఎం

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

తిరుపతి- తిరుమల రెండురోజుల పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్రమోదీ ఆదివారం రాత్రి 7.35గంటలకు తిరుపతి ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. ప్రధానికి ఎపి గవర్నర్ అబ్దుల్ నజీర్ అహ్మద్, సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ నుంచి ప్రధాని రోడ్డుమార్గం గుండా తిరుమలలోని రచన అతిథి గృహానికి 8.25గంటలకు చేరుకున్నారు. టిటిడి అధికారులు ప్రత్యేక బస ఏర్పాట్లు చేశారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో తిరుమల, తిరుపతిని రెండురోజుల పాటు ఎస్‌పిజి కంట్రోల్‌లోకి తీసుకున్నారు. ప్రధాని పర్యటన సందర్భంగా మూడంచెల మంది భద్రతా సిబ్బంది బందోబస్తు, అడుగడుగునా భద్రతా ఏర్పాట్లు చేశారు. సోమవారం ఉదయం 10.20గంటలకు ప్రధాని శ్రీవారిని దర్శించుకుంటారు. దాదాపు అరగంటపాటు శ్రీవారి ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. ఆయన వెంట ఏపి గవర్నర్ ఉన్నారు. శ్రీవారి దర్శన అనంతరం ప్రధాని 12గంటలకు తిరుపతి ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక నావికాదళ విమానంలో బయలుదేరి తెలంగాణ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. తిరుమల రచన గెస్ట్ హౌస్ వద్ద స్వాగతం పలికిన వారిలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ధర్మారెడ్డి ఉన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్‌లకు ఘనస్వాగతం

భారత ప్రధాని నరేంద్ర మోదీకి స్వాగతం పలకడానికి ఆదివారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కి ఘనస్వాగతం లభించింది. డిప్యూటీ సీఎం నారాయణస్వామి, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఎంపీలు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, డాక్టర్ గురుమూర్తి, రెడ్డెప్ప, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, తిరుపతి నగర మేయర్ డాక్టర్‌శిరీష, శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, వరప్రసాద్ రావు, ఆదిమూలం, వెంకటే గౌడ, జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి, జెసి డికె బాలాజీ, డిఐజి రాజేంద్రనాథ్ రెడ్డి, తిరుపతి ఎస్పీ పరమేశ్వర రెడ్డి, అనంతపురం ఎస్పీ అన్బు రాజన్, నగరపాలక కమిషనర్ హరిత, నగర డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, ఆర్డీవోలు నిశాంత్ రెడ్డి, చంద్రముని, రవి శంకర్‌రెడ్డి, తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి స్వాగతం పలికిన అనంతరం తిరుగు ప్రయాణం కానున్నారు.

ప్రధాని మోదీకి వెంకటేశ్వరస్వామివారి పటాన్ని అందజేస్తున్న సిఎం, గవర్నర్

సిపిఎం, సిపిఐ నాయకులు అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలు

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తిరుమలకు విచ్చేస్తున్న సందర్భంగా ఆదివారం ఉదయం నుంచే సిపిఎం నాయకులను పోలీసుల అక్రమంగా అరెస్టు చేయడం, గృహనిర్బంధంలో ఉంచడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఖండించారు. ఆదివారం ఉదయం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజును హౌస్ అరెస్ట్ చేసి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళికి షాడో పార్టీని ఏర్పాటు చేశారు. అలాగే డివైఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.జయచంద్ర, జిల్లా అధ్యక్షులు ఎం.నరేంద్ర, నాయకులు టి.సుబ్రమణ్యం, ఎం.మాధవ్‌లను సిపిఎం జిల్లా కార్యాలయంలో పోలీసులు నిర్బంధించారు. డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సుమన్‌ను తిరుచానూరులో, అలిపిరి వద్ద ఉంటున్న ఆర్.లక్ష్మిని హౌస్ అరెస్ట్ చేశారు. వెంకటగిరిలో చెంగయ్య, పుత్తూరులో వెంకటేశులను అరెస్ట్ చేశారు. విభజన హామీలను, ప్రత్యేకహోదాను ఇవ్వని నరేంద్ర మోదీ అక్రమ అరెస్టులతో పర్యటన చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఏడు కొండలవాని సాక్షిగా ప్రత్యేకహోదా ఇస్తామని ప్రచారంలో ప్రకటన చేసిన నరేంద్ర మోదీ, రాష్ట్రానికి ద్రోహం చేసి ఏ ముఖం పెట్టుకొని తిరుమలకు విచ్చేస్తున్నారని ప్రశ్నించారు. తిరుపతి అభివృద్ధిని అడ్డగించుగున్న బిజెపి అడ్డుకుంటుందని విమర్శించారు. బిజెపి తీరును ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

పోలీసుల నిర్బంధంలో సిపిఎం నాయకులు

రేణిగుంటలో 'మోదీ గో బ్యాక్' సిపిఎం నాయకుల నిరసన

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం సాయంత్రం తిరుపతి విచ్చేస్తున్న సందర్భంగా ప్రత్యేక హోదా, విభజన హామీలు, కడప జిల్లా విషయంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి చేసిన ద్రోహానికి నిరసనగా మోదీ గో బ్యాక్ అంటూ నల్ల చొక్కాలు- బ్యానర్లతో సిపిఎం, సిపిఐ నాయకులు నిరసన తెలిపారు. దీంతో సిపిఎం మండల కార్యదర్శి కె.హరినాథ్, నాయకులు వెంకట రమణ, సెల్వరాజ్, శివానందం, నరసింహారెడ్డి, సిపిఐ నాయకులు తులసీ రాజన్‌లకు అరెస్టు చేసి రేణిగుంట పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు.

బుచ్చినాయుడు కండ్రిగలో సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్యను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

సీమాంధ్రకు ద్రోహం చేసిన మోదీ గో బ్యాక్

సిపిఎం జిల్లా నేత కందారపు మురళి

పుత్తూరు టౌన్: సీమాంధ్రకు ద్రోహం చేసిన మోదీ గో బ్యాక్ అని సిపిఎం జిల్లా నేత కందారపు మురళి నిరసన తెలిపారు. పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కందారపు మురళి, పట్టణ కార్యదర్శి వెంకటేష్, పెరుమాళ్ మాట్లాడుతూ 2014 తిరుపతి తారకరామా స్టేడియంలో వెంకటేశ్వరస్వామి సాక్షిగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయలసీమ ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ, అమరావతి రాజధానికి నిధులు ఇస్తానన్న నరేంద్ర మోదీ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా, విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ చేసి ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని వాపోయారు. ఇప్పుడు తెలంగాణలో అధికారంలోకి రావడానికి కృష్ణా జలాల పునఃపంపిణీపై నోటిఫికేషన్ ఇచ్చి ఆంధ్ర రాష్ట్రానికి అందులో రాయలసీమకు తీవ్ర అన్యాయం చేశారని తెలిపారు. 9 సంవత్సరాల తరువాత తిరుపతికి రావడానికి మోదీకి సిగ్గుండాలని అన్నారు. కమ్యూనిస్టులు మోదీని అడ్డుకుంటామని జగన్‌రెడ్డికి భయం పుట్టి తెల్లవారు జామున కమ్యూనిస్టులను హౌస్ అరెస్టులు చేయించడం దారుణం అన్నారు. అక్రమ అరెస్టులతో ప్రజాఉద్యమాలను ఆపలేరని, కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో రెండు పార్టీలకు బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

ఆంధ్ర ద్రోహి మోదీ తిరుపతికి వచ్చే అర్హత లేదు..

సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

ఆంధ్ర ద్రోహి నరేంద్ర మోదీకి తిరుపతికి వచ్చే అర్హత లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి హెచ్చరించారు. నరేంద్ర మోదీ 26, 27 తేదీలలో తిరుపతికి వస్తున్న సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నరేంద్ర మోదీని ఎక్కడ అడ్డుకుంటామని వామపక్ష పార్టీ నాయకులను ఆదివారం ఉదయం నుంచే హౌస్ అరెస్టు చేయడం దుర్మార్గం అన్నారు. హౌస్ అరెస్టైన్లో అయిన వారిలో సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్న పెంచలయ్య, రాధాకృష్ణ, కుమార్ రెడ్డి, నగర కార్యవర్గ సభ్యులు ఎన్.డి.రవి, రామకృష్ణ ఉన్నారు.

ప్రభుత్వ బడులను రక్షించుకుందాం..

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు పిలుపు

ప్రజాశక్తి- పుత్తూరుటౌన్

విద్యారంగ సంస్కరణల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక పాఠశాల వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తోందని, ప్రాథమిక పాఠశాలలను పరిరక్షించునే బాధ్యత సమాజంతోపాటు ఉపాధ్యాయులు తీసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లా 49వ కౌన్సిల్ సమావేశాలు పుత్తూరు కేంద్రంలో జివిఆర్ కన్వెన్షన్‌లో జరిగాయి. ఈ సమావేశానికి యుటిఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ కౌన్సిల్ సమావేశాన్ని ప్రారంభం అనంతరం యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యారంగ సంస్కరణలు ప్రభుత్వ విద్యకు అభివృద్ధి చేస్తోందని, నాణ్యమైన విద్య, సబ్జెక్టు టీచర్లు మూడో తరగతి నుండే బోధిస్తామని, ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెడుతున్నామని అంతర్జాతీయ విద్యార్థిగా తయారు చేస్తామని ప్రభుత్వం గొప్పలు చెప్పిందని అన్నారు. అయితే ఆచరణలో ఇవేవీ నెరవేరకపోగా, ప్రభుత్వ పాఠశాల నుంచి విద్యార్థులు వలస పోతున్నారని తెలిపారు. ప్రభుత్వం బడులు సుందరంగా ఉన్నా, పిల్లలు ప్రైవేటు బడికి ఎందుకు వెళుతున్నారో సమీక్ష చేసుకోకుండా, ఆ తప్పును ఉపాధ్యాయులు మీద నెట్టి, వాళ్ళను మానసిక వేధింపులకు గురిచేయడాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు. నిరంతరం పర్యవేక్షణ పేరుతో ఆర్థిక దొంగలు లాగా ఉపాధ్యాయులపై ఛార్జిషీట్ పెట్టి ఇంక్రిమెంట్లు కట్ చేస్తున్నటువంటి దారుణంపై తూర్పారబట్టారు. ఇలా ఛార్జి మెమోలు ఉపసంహరించుకోకపోతే ఉద్యమాలు చేస్తామని తెలియజేశారు. ఈ రాష్ట్రంలో 14వేలు ఏకోపాధ్యాయ పాఠశాలలు, యూపీ పాఠశాలలో, ఉన్నత పాఠశాలలో ఎన్రోల్మెంట్ తగ్గడం వాస్తవం కాదా అన్నారు. అలాగే ఉపాధ్యాయులను బోధన పనికే వినియోగించకుండా, బోధనేతర పనులకే ఉపయోగించుకోవడం వాస్తవం కాదా...అని ప్రశించారు. ఎలాంటి భౌతిక పరిస్థితులను పట్టించుకోకుండా ఒక్క ఉపాధ్యాయులను మాత్రమే బాధ్యులు చేసి శిక్షించడం సరికాదని చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు స్నేహపూరిత వాతావరణంలో విద్యార్థులకు పాఠాలు బోధించే విధంగా వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు సమాజంతో కలిసి రక్షించుకునేటువంటి బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాలని, అవసరమైతే ఒక గంట అదనంగా పాఠశాలలో పిల్లల స్థాయిని పెంచడానికి వినియోగించాలని కోరారు. పాతపెన్షన్ ఇస్తానన్న వారికి మాత్రమే 2024 ఎన్నికల్లో ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ మాట్లాడుతూ మాతభాషలో ప్రాథమిక విద్య ఉండాలని మానసిక శాస్త్రవేత్తలు పదేపదే చెప్తున్న, దాన్ని పెడచెవి పెట్టి ఇంగ్లీష్ మీడియంలోకి మార్చటమే కాకుండా, సిబిఎస్ఈ, బైజుస్, టోఫెల్ సిలబస్, ఐబీ అని రోజుకో కొత్త సంస్కరణ తీసుకొచ్చి, విద్యారంగాన్ని గందరగోళాన్ని గురిచేస్తున్నారని విమర్శించారు. కనుక ప్రాథమికస్థాయిలో మాతభాషలోని విద్య ఉండాలని చెప్పిన కొఠారి కమిషన్ అభిప్రాయాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి టి.రఘుపతి రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి రాబోయే ముందు సిపిఎస్‌ని రద్దుచేసి పాత పెన్షన్ ఇస్తానన్న ప్రభుత్వం మాట తప్పి మరొక గ్యారెంటీ లేని జిపిఎస్ విధానాన్ని ముందుకు తెచ్చిందని, ఈ దేశంలో అత్యంత గొప్ప పథకం అని ప్రచారం చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలియజేశారు. ఇప్పటికైనా జిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. అలాగే సిపిఎస్ రద్దు ఉద్యమంలో పాల్గొన్న ఉపాధ్యాయుల మీదపెట్టిన అక్రమ కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్.నాయుడు మాట్లాడుతూ యూటీఎఫ్ ఉద్యమాలకు దిక్సూచిగా వ్యవహరిస్తుందని, నిరంతరం పోరాటాల ద్వారా ఎన్నో హక్కులు సాధించుకున్నామని, ఈహక్కులన్నీ కాలరాయబడుతున్నాయని, భవిష్యత్తులో హక్కులను కాపాడుకునేందుకు యూటీఎఫ్ చేసే పోరాటాలలో ఉపాధ్యాయులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లా డీఈవో శేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో క్రియాశీలకంగా వ్యవహరించే యుటిఎఫ్ అభినందించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం కోసం మీ వంతు కషి చేయాలని, అలాగే ప్రభుత్వం అందిస్తున్న పథకాలు విద్యార్థులకు సక్రమంగా అందుబాటులోకి వచ్చేటట్లు మీరు కషి చేయాలని ఉపాధ్యాయులు కోరారు. సిఐటియు రాష్ట్ర సహాధ్యక్షులు కె.మురళి మాట్లాడుతూ ఈరోజు దేశంలో రాజకీయ పరిస్థితులు వేగవంతంగా మారిపోతున్నాయని, మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ రాజకీయ లబ్ధి పొందాలని చూసే పార్టీలను దూరంగా ఉంచాలని చెప్పి ఉపాధ్యాయులను కోరారు. హక్కుల కోసం నిలబడే వారిని, ప్రశ్నించే వారిని దేశ ద్రోహులుగా చిత్రించే వాతావరణం కనిపిస్తుందని, ఈ చర్యలను ప్రభుత్వాలు మానుకోవాలని తెలియజేశారు. నియంతత్వ పోకడలు ఎల్లకాలం సాగవని ప్రజాతంత్ర హక్కులని కాపాడుకునే దానికోసం ఉపాధ్యాయులు నడుం బిగించాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరాల నిర్మల, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి, నాయకులు శేఖర్, కందల శ్రీదేవి, సూర్యప్రకాష్, రమేష్ నాయుడు, జిల్లా కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'వరి' పై కరి దాడి

- రెండు ఎకరాలలో పంట నష్టం
- వ్యవసాయ బోరు పరికరాలు ధ్వంసం
- కనిగల చెరువు వద్ద సంఘటన

పంటను తొక్కి నాశనం చేసిన ఏనుగలు

ప్రజాశక్తి- సోమల (చిత్తూరు జిల్లా) :

చిత్తూరు జిల్లా సోమల మండలంలోని పేటూరు గ్రామానికి చెందిన చిట్టి అనే రైతుకు చెందిన వరి పంటలను జంట ఏనుగులు తొక్కి ధ్వంసం చేశాయి. కనిగల చెరువు సమీపంలోని అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న ఏనుగులు శనివారం అర్ధరాత్రి సమయంలో చిట్టి అనే రైతుకు చెందిన రెండు ఎకరాల వరి పొలంలో తిరిగి పంటను తొక్కి ధ్వంసం చేయడం వలన సుమారు. లక్ష రూపాయలు నష్టం వాట్లిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అప్పులు చేసి పండించిన పంట చేతికందే సమయంలో ఏనుగులు తొక్కి నాశనం చేయడంతో పంటనష్టం, అప్పులే మిగిలాయని వాపోయాడు. అంతేకాకుండా వ్యవసాయ బోరు మోటరు, పరికరాలను కూడా ధ్వంసం చేశాయని ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతు కోరారు. ఏనుగుల దాడులు కొనసాగుతూనే ఉన్నాయని, అటవీశాఖ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. తరచూ ఏనుగుల రావడం పంటలు, గ్రామాలపై దాడులు చేయడం పరిపాటిగా మారిందని, పొలాల వద్దకు వెళ్లాలంటేనే భయపడాల్సి వస్తోందని ఇకనైనా ఏనుగుల గ్రామాల్లోకి రావడాన్ని నివారించాలని, అందుకు తగ్గిన చర్యలు చేపట్టాలని గ్రామంలోని రైతులు కోరుతున్నారు.

బోరు మోటరు, పరికరాలు ధ్వంసమైన దృశ్యం

28న కులగణనపై ప్రాంతీయ సదస్సు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన చేయుటకు ఈనెల 28వ తేదీ ఉదయం 10.30 గంటలకు తిరుపతి జిల్లాలో ప్రాంతీయస్థాయి సదస్సు రౌండ్‌టేబుల్ సమావేశం శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీలోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియం కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించబడునని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. చిత్తూరు జిల్లాలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, కుల కార్పోరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు అన్ని కుల ఉద్యోగ సంఘాల నాయకులు, కులసంఘాల ప్రతినిధులు, మేధావులు ఇతర అధికారులు, ప్రజలు తప్పనిసరిగా తిరుపతి జిల్లాలో ప్రాంతీయ స్థాయి సదస్సు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని కులగణనపై వారి సలహాలు సూచనలు తెలియజేయాలని ఆ ప్రకటనలో తెలిపారు.

నేడు గ్రీవెన్స్ డే రద్దు: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

ఈ నెల 27న సోమవారం జిల్లా కేంద్రంలో జరుగు గ్రీవెన్స్ డేను అనివార్య కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి సమస్యల పరిష్కారం నిమిత్తం వ్యయ ప్రయాసలకు ఓర్చి అర్జీదారులు జిల్లా కేంద్రానికి రావద్దని ఆ ప్రకటనలో తెలిపారు.

నేటి నుంచి వీక్షిత్ భారత్

- సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన
- జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించేలా గ్రామ పంచాయతీశాఖ, పంచాయతీరాజ్ నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా సోమవారం నుండీ ప్రచార వాహనాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహింస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారిణి లక్ష్మి తెలిపారు. ఈనెల 25వ తేదీ శనివారం చిత్తూరు జిల్లాలో ప్రచార యాత్రను జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ లాంఛనంగా ప్రారంభించారు. 27వ తేదీ నుండీ జిల్లా వ్యాప్తంగా ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్వ్యూలో వీకిత్ భారత్ ప్రత్యేకతలను ఆమె తెలియజేశారు.

ప్రజాశక్తి: వీకిత్ భారత్ జిల్లాలో ఎన్ని పంచాయతీల్లో, ఎన్ని వాహనాల ద్వారా ప్రచారం చేస్తున్నారు?

డిపిఒ: జిల్లాలో ఈనెల 27వ తేది సోమవారం నుండీ వీకిత్ భారత్ కార్యక్రమం ప్రారంభిస్తున్నాం. జిల్లా వ్యాప్తంగా 694 గ్రామ పంచాయతీల్లో 6 వాహనాలతో 60రోజుల పాటు గ్రామ పంచాయతీల్లో కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరుగుతోంది.

ప్రజాశక్తి : వీకిత్ భారత్ వల్ల ప్రయోజనం ఏమిటి?

డిపిఒ: ప్రజల్లో కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేయడంతో పాటు సంక్షేమ పథకాల కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి, ఎలాంటి లబ్ధి చేకూరుతుంది అనే అంశాలను వివరించేందుకు ఈకార్యక్రమం ఉపయోగపడుతుంది. అర్హులైన లబ్ధిదార్లను కూడా గుర్తించడం జరుగుతుంది. రోజుకు రెండు పంచాయితీల్లో ఒక వాహనం అంటే అరు వాహనాలు రోజుకు 12 నుండీ 15 పంచాయితీల్లో ప్రచారం నిర్వహిస్తాయి.

ప్రజాశక్తి: ఈకార్యక్రమం విజయవంతానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

డిపిఒ: జిల్లా స్థాయి నోడల్ అధికారిగా జెడ్పి సీఈఓ వ్యవహరిస్తారని, జిల్లాలో ఒక్కో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 6 నియోజకవర్గాలకు 6 వీక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కో వాహనం ప్రతి రోజు రెండు పంచాయతీల్లో డిజిటల్ స్క్రీన్ లో వీడియోల ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం జరిగింది. వీక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో అనుసంధానం చేసుకుని నిర్వహిస్తున్నాం. . ఎంపిడిఓలు మండలాలలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకొని విజయవంతం చేయాల్సి ఉంటుంది.

జిల్లా పంచాయతీ అధికారిణి లక్ష్మి

ప్రజాశక్తి: ఏఏ పథకాలపై ప్రచారం నిర్వహిస్తున్నారు?

డిపిఒ: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్, పిఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, దీన దయాళ్ అంత్యోదయ యోజన, పిఎం ఆవాస్ యోజన, పిఎం ఉజ్వల్ యోజన, పిఎం విశ్వకర్మ, పిఎం కిసాన్ సమ్మాన్, కిసాన్ క్రెడిట్‌కార్డ్, పిఎం పోషణ్ అభియాన్, జల్‌జీవన మిషన్, స్వామిత్వ, జనధన యోజన, జీవన జ్యోతి బీ వ మా యోజన, సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పిఎం ప్రణామ్, నానోఫెర్టిలైజర్ వంటి 17 సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ఈ పథకాల ద్వారా ఇంకనూ లబ్ధి పొందేందుకు అర్హులు ఉంటే వారిని గుర్తించి నమోదు చేసేందుకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ప్రజాశక్తి: రైతులకు, యువకులకు ఎలాంటి కార్యక్రమాలు ఉంటాయి?

డిపిఒ: ప్రకతి వ్యవసాయం పద్ధతులను ఆచరిస్తున్న రైతులతో ముఖాముఖి, సాంస్కతిక కార్యక్రమాల నిర్వహణ, గ్రామస్థాయిలో ప్రతిభ కనపరచిన క్రీడాకారులను, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధితో అభివద్ధి చెందిన వారిని సన్మానించడం, విద్యార్థులచే క్విజ్‌పోటీల నిర్వహణ, హెల్త్‌క్యాంప్‌ల నిర్వహణ, టిబి స్క్రీనింగ్ తదితర కార్యక్రమాలను నిర్వహించేందుకు గ్రామస్థాయిలో పంచాయతీ సెక్రెటరీలు ప్రధానపాత్ర, ఇందుకు సంబంధించిన పూర్తి డాక్యుమెంటేషన్‌లో భాగంగా ఫోటోలు, వీడియోలను సంబంధిత యాప్ నందు అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది.

నేడు జిల్లాలో అంతర్జాతీయ బృందం పర్యటన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

ఈనెల 27,28వ తేదీలలో జిల్లాలో సేంద్రీయ సాగు పరిశీలనకు అంతర్జాతీయ శాస్త్రవేత్తల బందం పర్యటిస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో విస్తతంగా, సమర్థవంతంగా ప్రకతి సూత్రాలకు అనుగుణంగా అమలవుతున్న ప్రకతి వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించేందుకు అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధన సంప్రదింపుల సమూహం) శాస్త్రవేత్తల బందం ఈ నెల 27,28 వ తేదీలలో జిల్లాలో పర్యటించనుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో రైతు సాధికార సంస్థ 'ఆంధ్రప్రదేశ్ ప్రజాభాగస్వామ్య ప్రకతి వ్యవసాయం (ఏపీసీఎన్ఎఫ్) ప్రాజెక్టు పేరుతో అమలుచేస్తున్న ప్రకతి వ్యవసాయ కార్యక్రమాలు ప్రపంచం దష్టిని ఆకర్షిస్తున్న నేపథ్యంలో లావోస్ పీడీఆర్, భారత్, కెన్యా, జింబాబ్వే, సెనెగల్, బుర్కినా ఫావో, ట్యునీషియా, పెరూ మొత్తం 8 దేశాలకు చెందిన 60మందితో కూడిన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, ఇతర వాటాదారుల బందం ద్వైవార్షిక విరామం, ప్రతిబింబంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏపీసీఎన్ఎస్ ప్రాజెక్టు ద్వారా అమలవుతున్న ప్రకతి వ్యవసాయ కార్యక్రమాలను అర్థం చేసుకోవడానికి సందర్శిస్తుంది. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సిరాడ్, వరల్డ్ ఫిష్,అలయన్స్, బయోడైవర్సిటీ, ఒఈపి, ఇనేరా సంస్థల ప్రతినిధులు ఈ బందంలో వున్నారు. రాష్ట్రంలో కరువు ప్రాంతంగా పేరుబడ్డ రాయలసీమ జిల్లాల పర్యటనలో భాగంగా ఈ బందం ఈ నెల 27వ తేదీన బెంగళూరు విమానాశ్రయం నుంచి బయలుదేరే ఈ బందం రెండు గ్రూప్‌లుగా విడిపోయి నేరుగా గ్రామాలను చేరుకొంటుంది. రోజుకో గ్రామం చొప్పున రెండు గ్రూప్‌లు జిల్లాలోని 4 గ్రామాలను సందర్శిస్తాయి. జిల్లాలో పర్యటించే బందంలో విందాయ్ దిమోనియో, మారియా క్లాడియా క్రిస్టాన్, షాలిని రామిరెజ్, మాన్యువల్ నర్జస్, మారియా కరోలినా, వాటిజ్ రోజాస్, అలెజాండ్రా, అలెజాండ్రా వరగాస్ మాడ్రిడ్, కెవిన్ ఒన్యాంగో, సుదర్శన్ మలైయప్పన్, గోపాల్ కుమార్, సిల్వియా వ్యానిరా, తొరై జిగ్వేనా, మార్సెలాబెల్ట్రాన్, సిమోన్ సైగర్ రివాస్, అర్వెన్సెలీ, రాక్సా సోక్, అరిలియా మాంజెల్లా ఎన్జీవా, ఆరిలియా మాంజిల్లా ఎన్జీ వానదియా బెర్గామిని గుల్షన్ బోరాలు ఉంటారు. ఒక బందం తొలిరోజు సోమవారం కుప్పం పరిధిలో గుడుపల్లి మండలంలోని గోకర్లపల్లి, సిగలపల్లి గ్రామాలలో మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు పర్యటిస్తుంది. ఆయా గ్రామాలలో ఏపీసీఎన్ఎఫ్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అమలవుతున్న ప్రకతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన అనంతరం బంద సభ్యులు మహిళా సంఘాలతో, రైతులతో విడివిడిగా సమావేశం అవుతారు. రెండవ రోజు మంగళవారం ఇదే బందం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు రామకుప్పం మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో పర్యటించి విత్తన గుళికలు తయారు చేసే విధానం మొదలుకొని, డ్రాట్ ప్రూఫ్ మోడల్, ఏటీఎం మోడల్స్ సందర్శన, విత్తనం నాటడం తదితర కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం గ్రామైక్య సంఘం, యువరైతులు, రైతు శాస్త్రవేత్తలు, మెంటార్లు, నిరుపేదలు తదితర గ్రూప్‌లతో విడివిడిగా మాట్లాడి ప్రకతి వ్యవసాయ విధానాల గురించి, తద్వారా కలిగే ప్రయోజనాల గురించి సవివరంగా తెలుసుకొంటారు. రెండవ బందం మొదటి రోజు బంగారుపాలెం మండలంలోని కల్లూరిపల్లి గ్రామంలో గ్రామ మంతా కలియతిరిగి ప్రకతి, రసాయన వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి రెండింటికీ మధ్య గల తేడాలను గ్రహిస్తారు. ఆ తర్వాత ఏపీసీఎన్ఎఫ్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రూపొందించిన ఏటీఎం, ఏ గ్రేడ్ వంటి ఆదర్శవంతమైన వ్యవసాయ క్షేత్రాలను సందర్శిస్తారు. రెండవరోజు పెనుమూరు మండలంలోని చారవగానిపల్లి గ్రామంలో పర్యటిస్తారు. ముందుగా విత్తన గుళికల తయారీపై ఏపీసీఎన్ఎఫ్ అధికారులు ప్రదర్శించే డెమో కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం కార్యక్రమంలో పా ల్గొంటారు. అనంతరం కరువు పరిస్థితులను అధిగమించే డ్రాట్‌ప్రూఫ్ మో డల్‌ను సందర్శించి అక్కడ చేపట్టిన విత్తనం నాటే కార్యక్రమంలో పాల్గొ ంటారు. ఆ తర్వాత ఏ గ్రేడ్, ఏటీఎంమోడల్‌లో రూపొందించిన ప్రకతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శిస్తారు. గ్రామసమైక్య సంఘం ప్రతిని ధులతో సమావేశమైప్రకతి వ్యవసాయ వ్యవసాయ విస్తరణ జరిగిన తీరు, మహిళలపాత్ర గురించి తెలుసుకొంటారు. చివరగా రైతు శాస్త్రవేత్తలు, మెంటార్లు, నిరుపేదలు, యువరైతులు, రైతు పారిశ్రామిక వేత్తల బందాలతో విడివిడిగా చర్చిస్తామని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

జిల్లా కలెక్టర్.

సైబర్ అలర్ట్

నేరగాళ్ళపట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సైబర్ నేరగాళ్ళపట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లోన్ యాప్ స్కామ్ సైబర్ క్రైమ్‌లో కొత్త కేటగిరీగా కనిపిస్తోంది. జిల్లాలో ఇటీవల నమోదైన కేసుల్లో అగ్రస్థానంలో నిలిచింది. జిల్లాలో నమోదవుతున్న 10 సైబర్ క్రైమ్ కేసుల్లో కనీసం ఒకటి లోన్‌యాప్‌ల ద్వారా వేధింపులకు సంబంధించినవేనని జిల్లా ఎస్పీ తెలిపారు. రుణాలను అందించే వందలాది యాప్‌లలో ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. ఈ యాప్‌లలో దేనినీ డౌన్‌లోడ్ చేయని వారు కూడా సందేశాలను పొందడం గమనించవచ్చు, ఎందుకంటే వారి కాంటాక్ట్ లిస్ట్‌లో వారి నంబర్ ఉన్న ఎవరైనా అలాంటి యాప్‌ని డౌన్‌లోడ్ చేసి ఉండవచ్చు. ఈకేసుల దర్యాప్తు కూడా పెద్ద సవాళ్లను ఎదుర్కొంటుంది. ఈ యాప్‌ల ఎగ్జిక్యూటివ్‌లలో చాలా మంది కమ్యూనికేట్ చేయడానికి కాల్‌లు, ల్యాప్‌టాప్‌లను ఉపయోగిస్తున్నారు. దేశవ్యాప్తంగా చైనీస్ ఇన్‌స్టంట్ లోన్ యాప్‌లతో ట్రెండ్ ప్రారంభమైంది. రాష్ట్రంలోని క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్‌తో సహా దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని, అయినా లోన్ యాప్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి, ఇది పోలీసులకు సవాలుగా నిలిచిందని తెలిపారు.

భద్రతా చిట్కాలు:

1. రక్షిత, సురక్షితమైన వెబ్‌సైట్‌లను ఉపయోగించండి
2. తెలియని లింక్‌లను యాక్సెస్ చేయవద్దు.
3. గూగుల్‌ప్లేస్టోర్‌తో పాటు ఏపికె ఫైల్‌ల నుంచి ఎలాంటి అనధికార రుణ యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దు
4. మీపరికరం, సోషల్ మీడియా ఖాతాలకు బలమైన పాస్‌వర్డ్ ఉండేలా చూసుకోండి
5. సైబర్ క్రైమ్ రిపోర్ట్ చేయడానికి 1930లికి కాల్ చేయాలి

లోన్ యాప్‌లకు సంబంధించి పెరుగుతున్న సైబర్ నేరాలు ఆందోళన కలిగించే విషయం, సమస్యను సమర్థవంతంగా పరిష్కరించడానికి సమన్వయ ప్రయత్నం చేస్తున్నామని ఎస్పీ తెలిపారు.

29న సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 29న నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ హరిప్రసాద్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమావేశం జరుగుతుందన్నారు. అన్ని శాఖల అధికారులు శాఖాపరమైన అజెండాలతో విధిగా హాజరవ్వాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

నాగరాజరెడ్డి మృతికి నివాళి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని యర్రగుంటకు చెందిన యువకుడు నాగరాజరెడ్డి శివరాం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి గంగాధరనెల్లూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డాక్టర్ థామస్ యర్రగుంటకు చేరుకొని నాగరాజరెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించారు. ఆయన వెంట రిటైర్డ్ ఐపిఎస్ అధికారి స్వామి, నాయకులు దేవనారాయణరెడ్డి, లోకనాథరెడ్డి, మోహన్‌మురళి, మునిచంద్రారెడ్డి, గుండయ్య, చెంగల్రాయరెడ్డి తదితరులు ఉన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-గుడుపల్లె: స్థానిక పంచాయతీలో టిడిపి నాయకులు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 'బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ', మిని మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. టిడిపి అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో కొడతనపల్లి సర్పంచ్ వెంకటేష్, నాయకులు సుబ్రమణి, మంజునాథ్, శీను, గజేంద్ర పాల్గొన్నారు.

వైభవంగా కార్తీక దీపోత్సవం

ప్రజాశక్తి-సోమల: స్థానిక స్వయంబీశ్వరస్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. సమీపంలోని నరివేపానికొండపై స్థానికులు ఆదివారం సాయంత్రం కార్తీక దీపాన్ని వెలిగించారు. అనవాయితీగా ప్రతి ఏటా దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

కార్వేటినగరం: స్కంద పుష్కరిణి సమీపంలో కొమరగిరి కొండపై వెలసిన వల్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. సాయంత్రం కందుకూరి భూపతిరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కార్తీక దీపం ఏర్పాటు చేశారు.

ఫల సరుకులు పంపిణీ

పేదలకు నిత్యావసర సరుకులు అందిస్తున్న దాతలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు పోణకా మల్లికార్జున్ రెడ్డి సాయంతో ఆదివారం ఫల సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆ సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్ర శేఖర్ మాట్లడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవరచు కోవా లన్నారు. దాతల సహకారంతో సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపట్టా మన్నారు. దాతల సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్ర మంలో ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు వాకాటి రామ్మోహన్ రావు, పీడీ కరిముల్లా, థయాకర్(ఎక్సైజ్ డిపార్టు మెంట్), వాచ్ షాప్ రాము, శీను, ఆక్వా రమేష్, కృష్ణా రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

యమునకు డాక్టరేట్

ప్రజాశక్తి-పాకాల: పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం విద్యార్థిని యమున డిజైన్ టాస్క్ షెడ్యూలింగ్ లో డాక్టరే ట్ పొందినట్లు కంట్రో లర్ ఆఫ్ ఎగ్జామినరీ ప్రొఫెసర్ జీవనజ్యోతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగ పరిశోధన విద్యార్థిని ఆర్ యమున ప్రొఫెసర్, హెచ్‌ఓడి ఉషారాణి ఆధ్వర్యంలో డాక్టరేట్ పొందా రన్నారు. డిజైన్ టాస్క్ షెడ్యూలింగ్ వర్సెస్ మాపిలోడింగ్ మెథడ్స్ ఇన్ మల్టీకోర్డ్ ఎన్విరాన్‌మెంట్స్ యూసింగ్ డిప్ లర్నింగ్ టెక్నిక్స్ అనే అంశంపై పరిశోధనా గ్రంథం సమర్పించినందుకు ఈడాక్టరేట్ ప్రదానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినరీ ప్రొఫెసర్ జ్యోతి డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినరీ తెలిపారు.

బీసీలపై దాడులు అన్యాయం: టిడిపి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్రవ్యాప్తంగా ఎన్నడూ లేని విధంగా వెనుకబడిన సామాజిక వర్గాలపై అధికార పార్టీ దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేస్తోందని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన 74 మందిని జగన్ సర్కార్ అతి క్రూరంగా హత్య చేయించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా బీసీలను వెన్ను విరుస్తున్న జగన్ పుస్తకాన్ని ఆవిష్కరించామన్నారు. బీసీ నాయకులు జగన్నాథం, పెరు మాళ్ మధు, శ్రీరాములు, ఆముదాల తులసీ దాస్, మనోహర్ ఆచారి పాల్గొన్నారు.

ఘనంగా పిళ్లారి బత్తినయ్య జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు, బాలాజీ హోమ్ నీడ్స్ అధినేత పిళ్లారి బత్తినయ్య జన్మ దిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని నగరి వీధిలో ఉన్న బాలాజీ హోమ్ నీడ్స్ లో మిత్రులు, పెద్దల సమక్షంలో బత్తినయ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా బత్తినయ్య మాట్లాడుతూ మిత్రులు, పెద్దలందరి ఆధ్వర్యంలో తన జన్మదినాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పిళ్లారి ఫౌండేషన్ వ్యవస్థాపకులు దుర్గాప్రసాద్ ఆశయాల సాధన కోసం తనవంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని స్పష్టం చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మ్యాగీ క్లారా, సీనియర్ అడ్వకేట్ ముని ప్రసాద్, పిళ్లారి నాగరాజు, సిద్ధారెడ్డి, భరత్ రాజారెడ్డి, మహమ్మద్ పాల్గొన్నారు.

వెండి కవచం వితరణ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : స్థానిక బహుదూర్ పేట నల్లగంగమ్మ ఆలయానికి ఆదివారం హైదరా బాదు కు చెంది హేమంత్, జయప్రకాశ్‌కు టుం బం రూ.26 వేలు విలువ జేసే వెండి కవచంను విరాళంగా అందించారు. కవచాన్ని ఆలయ ఛైర్మన్ కంతా రమేష్ కు అందజేసి ఉత్సవాల సమయంలో అమ్మవారికి అలంకరించాలని కోరారు. అనంతరం దాతలకు అమ్మవారి దర్శనం చేయించి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పోతురాజు నారాయణ, దిలీప్ కుమార్, కపిల్ పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మెకు మద్దతివ్వండి

- వాడ గంగరాజు పిలుపు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం డిసెంబర్ 8 నుండి జరిగే రాష్ట్ర సమ్మెకు జిల్లాలోని ప్రజాసంఘాలు రాజకీయ పార్టీ లు మద్దతు ఇవ్వాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు పిలుపునిచ్చారు. ఆదివారం సిఐటియు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అంగన్వాడిల సమస్యలు పరిష్కారం చేయకపోగా ఎఫ్ఆర్ఎస్ యాప్ తో పాటు కొత్త కొత్త యాపులు తీసుకొచ్చి అంగన్వాడీలపై అదనపు భారం మోపడం దుర్మార్గమన్నారు. సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేయాలని, కనీస వేతనాలు ఇవ్వాలని తీర్పు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం సిగ్గుచేటు. ఇప్పటికైనా సమ్మెకు వెళ్లకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలంటే అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ గా మార్చాలని, వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లు వయోపరిమితి 50 సంవత్సరాలు పెంచాలని, రాజకీయ జోక్యం అరికట్టాలని డిమాండ్ చేశారు. 2017 నుండి పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని, ప్రీస్కూల్ బలోపేతం చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 8 నుండి జరిగే సమ్మెకు అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

పూజకెళ్లి.. ప్రమాదం కొని తెచ్చుకొని..

● కారు, ద్విచక్ర వాహనం ఢీ ● సంఘటనా స్థలంలోనే తల్లి మృతి, కుమారుడికి తీవ్రగాయాలు

ప్రమాదంలో నుజ్జునుజ్జైన కారు, బైక్

మృతి చెందిన మునెమ్మ   తీవ్రగాయాలతో వెంకటేష్

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: ఇదివరకే జరిగిన ప్రమాద స్థలంలో మొక్కుబడిగా పూజ చేయడానికి వెళ్లి తిరిగొస్తూ ప్రమాదంపాలై తల్లి మృతి చెందగా, కుమారుడు ఆసుపత్రిపాలైన సంఘటన ఆదివారం బైరెడ్డిపల్లి - పలమనేరు రహదారిపై చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. మండలం లోని మిట్టపల్లికి చెందిన తల్లి మునెమ్మ(45), కుమారుడు(23) ఐదేళ్ల సొంత పనులపై వెళ్లి తిరిగొస్తూ బైరెడ్డిపల్లి-పలమనేరు రహదారిలోని బురుకాయలపల్లి గ్రామం వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పడంతో ప్రమాదం జరిగింది. దీంతో అదే ప్రదేశంలో ఆదివారం పూజ చేసి గావు తీర్చుకోవాలనే ఉద్దేశంతో వెళ్లారు. పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకొని తిరుగు ప్రయాణంలో తల్లి, కుమారుడు వస్తున్న ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొనింది. తల్లి మునెమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. కుమారుడు వెంకటేష్ తీవ్ర గాయాలు కావడం తో స్థానికులు 108కి సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న 108పైలెట్ రవిశంకర్, ఈఎంటీ క్షతగాత్రుడిని కుప్పం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో కారు ముందు భాగం నుజ్జునుజ్జు కాగా, బైక్ పూర్తిగా దెబ్బతినింది. మునెమ్మ మృతి పట్ల మిట్టపల్లి గ్రామం శోకసంద్రమైంది.

'అడవిపల్లి ప్రాజెక్టు' వెంటనే పూర్తి చేయాలి

● 'చిత్తూరు అభివృద్ధి వేదిక' నాయకుల డిమాండ్
● ప్రభుత్వ హామీని నెరవేర్చాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగరంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వ హామీ అడవిపల్లి ప్రాజెక్టు పూర్తి చేయాలని మన చిత్తూరు అభివృద్ధి వేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎన్‌జీవో హోంలో సమావేశమయ్యారు. అధ్యక్షులు కేశవులురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యదర్శి చైతన్య మాట్లాడుతూ 50డివిజన్‌లు ఉన్న చిత్తూరు నగర కార్పొరేషన్‌లో 2.5లక్షల జనాభా ఉన్నారన్నారు. అయితే అవసరాలకు సరిపడా నీరు అందడం లేదన్నారు. బోరుబావులు, ఎన్‌టిఆర్ జలాశయం నుంచి సరఫరా అవుతున్న నీరు నగరానికి సరిపోలేదని పేర్కొన్నారు. ప్రజా అవసరాలకు ప్రైవేటు వ్యక్తుల నుంచి నీటిని కొనుగోలు చేసే పరిస్థితి దాపరించిందని వివరించారు. కాగా ప్రభుత్వం హామీ మేరకు అడవిపల్లి రిజర్వాయర్ పూర్తి చేస్తే సమస్య అధిగమించొచ్చని చెప్పారు. ప్రజా అవసరాలకు ప్రత్యాన్మాయ ఏర్పాట్లు చేయడంతో పాటు ప్రాజెక్టు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు విజ్ఞపించారు. సమావేశంలో ఉపాధ్యక్షులు సురేంద్రనాథ్, కోశాధికారి అజాంతుల్లా, నాయకులు దాసరి చంద్ర, రామ, రాజేంద్రలు పాల్గొన్నారు.

'బాలప్ప' సేవలు అభినందనీయం

● ఆయన సేవల పట్ల బిసి కమిషన్ సభ్యుల ప్రశంస
● జ్యోతి రావు పూలే అవార్డుతో సత్కారం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాల ఏకిరి రాష్ట్ర అధ్యక్షులు, చిత్తూరు డిసిసి ఇన్‌ఛార్జ్, ఉపాధ్యక్షులుగా దివంగత బిసి నేత బాలప్ప సేవలు అభినందనీయం అని రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు ప్రశంసించారు. ఆదివారం న్యూ ఢిల్లీలోని ఆంధ్రభవన్‌లో జరిగిన న్యాయ దినోత్సవం సందర్భంగా లీగల్ సర్వీసెస్ రైట్స్ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు, విశ్రాంత జడ్జి ఎం.కృష్ణప్ప, డిఎస్పి మెహబూబ్ బాషాలు బాలప్ప చేపట్టిన సామాజిక సేవల పట్ల ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా జ్యోతిరావుపూలే-2023 అవార్డులు బాలప్ప కుమారుడు పిబి లక్ష్మీప్రసన్న కుమార్‌కు అందజేసి సత్కరించారు. తండ్రి తగ గ్గట్లుగా సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ప్రసన్నకుమార్‌కి విశ్రాంత జడ్జి సూచించారు.

సమగ్ర సస్యరక్షణతో అధిక దిగుబడులు

- బంగాళదుంప, టమాట సాగుపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-వికోట: ఉద్యాన పంటల్లో ససరక్షణ చర్యలతో అధిక దిగుబడులు సాధించవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. ఆదివారం స్థానిక స్త్రీశక్తి భవనంలో బంగాళదుంప, టమాట పంటల ససరక్షణ్యపై రైతులకు, రైతు భరోస సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పి ఛైర్మన్ శ్రీనివాసులు హాజరైయ్యారు. ముందుగా రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించి, ఆయన గొప్పతనాన్ని వివరించారు. ఆ తరువాత బెంగళూరు ఐఐహెచ్ఆర్‌కు చెందిన సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణారెడ్డి బంగాళదుంప సాగు పద్ధతులపై రైతులకు సూచనలు చేశారు. రైతులు కొత్తరకం సాగు పద్ధతులపై దృష్టి సారించాలని, బంగాళదుంప పరిశోధన కేంద్రం నుంచి తెప్పించుకొని సాగు చేయాలని ఉద్యాన సహాయ సంచాలకులు కోటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ సుశీల్‌శర్మ, డాక్టర్ సోమనాథ్, జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు భరత్‌రెడ్డి, ఉద్యానశాఖ అధికారి లక్ష్మిప్రసూన, ప్రియ, రైతులు పాల్గొన్నారు.

ఓటు.. రాజ్యాంగం కల్పించిన పౌరుని హక్కు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: భారతీయుడిగా ఓటు హక్కును కలిగివుండటం రాజ్యాంగం కల్పించిన ప్రతి పౌరుని హక్కు అని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం జాయింట్ కలెక్టర్, వారి సతీమణి పులి వరలక్ష్మి చిత్తూరులో 50 పోలింగ్‌స్టేషన్ పరిధిలో ఓటు హక్కును కల్పించేందుకు ఫారం6 ను పూర్తిచేసి బిఎల్‌ఓ దయానప్రియకు అందజేశారు. ఈ సందర్భంగా బూత్ లెవెల్ ఆఫీసర్ జెసి దంపతులకు రిసిప్ట్ అందజేశారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజనల్ అధికారి చిన్నయ్య, మున్సిపల్ అధికారులు ఉమామహేశ్వర్ రెడ్డి, రామకృష్ణలు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

గంగాధర నెల్లూరులో

సోమలలో

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం జెడ్పి కార్యాలయంలో సీఈవో ప్రభాకర్‌రెడ్డి డాక్టర్ అంబేద్కర్, మహాత్మాగాంధీ చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

వెదురుకుప్పం: స్థానిక వైఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ అన్నపూర్ణ శారద కార్యక్రమంలో పాల్గొని రాజ్యాంగ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సోమల: భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం సోమల, కామిరెడ్డిపల్లి గ్రామాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు మంద రామనాథం, మొఘలీశ్వరయ్య, వైస్ ఎంపిపి ప్రభాకర్, ఎంపిటిసి హరి, సర్పంచ్ రెడ్డెప్ప, వెంకటరమణ, వైసిపి నాయకులు రాజారెడ్డి, రవి, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరుఅర్బన్: భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం చిత్తూరు నగరంలో సిపిఐ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి ఎస్.నాగరాజు, నాయకులు రామ్మూర్తి, గజేంద్రబాబు, బాలాజీరావు, కృష్ణమూర్తి, రాజేంద్ర, మేఘనాదం, కోదండ, రవి, విజయ్, కుమార్ పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం గంగాధరనెల్లూరులో డిసిసి అధ్యక్షులు పోటుగాని భాస్కర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు నారాయణస్వామి, పూర్ణచంద్రరావు, పరదేశి, బుల్లెట్‌రవి, గోవర్ధన్‌రెడ్డి, సుబ్బరాయులు, కన్నన్, దినకర్, పుష్పరాజ్, నరసింహులునాయుడు, జయచంద్ర పాల్గొన్నారు.

పివికెఎన్ కళాశాలలో విద్యార్థుల రక్తదానం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎన్‌సిసి డే సందర్భంగా స్థానిక పివికెఎన్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, ఎన్సిసి డిపార్ట్మెంట్ వారి సహకారంతో రెడ్‌క్రాస్ చిత్తూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉదయం 10 నుండి 12 గంటల వరకు 21 యూనిట్స్ రక్తసేకరణ ఎన్సిసి స్టూడెంట్స్ ద్వారా సేక రించడం జరిగింది. మానవత్వం, సేవా తత్వంతో రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని ప్రిన్సిపాల్ డాక్టర్ జీవనజ్యోతి తెలిపారు. ఆరోగ్యవంతమైన విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం గొప్ప విషయమని, మీరిచ్చే రక్తం ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే కాకుండా ఒకరికి ప్రాణం పోసినవారు అవుతారని రక్తదాతలను రెడ్ క్రాస్ జిల్లా గౌరవ కార్యదర్శి ఆర్.సహదేవ నాయుడు అభినందించారు. రెడ్‌క్రాస్ మెడికల్ ఆఫీసర్ విజయ్ కుమార్‌రెడ్డి, ఎన్‌సిసి కమాండర్ అజెబిసెంట్, ఆఫీసర్ రమేష్. మహేష్, మొగిలి నాయుడు, రెడ్‌క్రాస్ సిబ్బంది చిరంజీవులు, ధరణి, కుమార్, ప్రభు, భాగ్యమ్మ, ఏవో గోపి పాల్గొన్నారు.

టీఆర్‌సిఎంఏ అధ్యక్షునిగా రమేష్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి టెక్స్ టైల్స్ అండ్ రెడీమేడ్ క్లాత్ మర్చంట్ అసో సియేషన్ నూతన అధ్యక్షుడిగా పేర్ల రమేష్ బాబు నియ మితుల య్యారు. పట్ట ణం లోని భరద్వాజ తీర్థంలో ఆది వారం శ్రీకాళహస్తి టెక్స్ టైల్స్ అండ్ రెడీమేడ్ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షులుగా పేర్ల రమేష్ బాబు, ఉపాధ్యక్షులుగా దొంతు వెంకట సుబ్రమణ్యం, కార్యదర్శిగా స్వరూప్, ఉపకార్యదర్శిగా గంజి వెంకటేష్, సహ ఉపకార్యదర్శిగా గంజి మునికృష్ణ, కోశాధికారిగా ముచ్చేలి కార్తీక్, పీఆర్వోలుగా సుమంత్ కుమార్, బండారు పార్థసారథిని ఎన్ను కున్నారు. ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తీశ్వరాలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. అనం తరం అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక మాస వన భోజనంలో భాగంగా పేదలకు అన్నదానం చేశారు.

స్థానిక సమస్యలపై స్పందించండి: పులివర్తి నాని

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామ పంచాయతీ తుడా క్వార్టర్స్ లో నెలకొన్న వీధిలైట్లు, తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్యలపై నియోజకవర్గ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, స్థానిక పంచాయతీ పాలకులు స్పందించాలని టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని డిమాండ్ చేశారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని కార్యక్రమంలో భాగంగా ఆదివారం తుడా క్వార్టర్స్ లో పర్యటించారు. స్థానికంగా ప్రజలు దీర్ఘకాలిక సమస్యలతో సతమతమవుతున్నా పాలకులకు ఏమాత్రం పట్టకపోవడం గర్హనీయమన్నారు. ఉమ్మడి శెట్టిపల్లె పంచాయతీకి సంబంధించి ఇంటి పట్టాలు, స్థానిక సమస్యలపై ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆరు మాసాల్లోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి తిరుమల నగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి చెన్నరాయప్ప, టిడిపి తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, ఉమ్మడి శెట్టిపల్లె పంచాయతీ టీడీపీ అధ్యక్షులు ఈశ్వరయ్య, అజిస్ భాష, మహేశ్వరి, అనసూయ, గల్లా సుధాకర్, కిషోర్, డిల్లిబాబు, గుణశేఖర్, యుగంధర్, గంటా వెంకటకృష్ణ, ప్రభాకర్, హరి, జ్యోతికృష్ణ, రాధాకృష్ణ, జనార్ధన్, రాంజీ, గంగాధరం, విజయ్, సూరి పాల్గొన్నారు.

పేదల పక్షాన ఎర్రజెండా: సిపిఎం

ప్రజాశక్తి - ఓజిలి : పేదల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై పోరాడేది సిపిఎం అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శివకవి ముకుంద, చాపల వెంకటేశ్వర్లు, వడ్డిపల్లి చెంగయ్య పేర్కొ న్నారు. మండల పరిధిలోని మాచవరంలో సిపిఎం ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1980లో 60 మందికి మాచవరం గ్రామంలో పేదలకు భూమి పట్టాలు పంపిణీ చేశారని. నాటి నుండి రైతులు సాగు చేసుకుంటున్న తరుణంలో అధికార పార్టీ నాయ కులు, పోలీసు యంత్రాంగం, రెవెన్యూ అధికారులతో దళితులు సాగు చేసుకుంటున్న పంటలపై జెసిబిలతో ధ్వంసం చేయడం దారుణమైన చర్య అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 98 శాతం హామీలను అమలు చేశామని సమస్యలన్నీ పరిష్కారం చేశామని గొప్పగా చెప్పుకోవడం విడ్డూరం ఉందన్నారు. జగనన్నకి చెబుదాం కార్యక్రమం ద్వారా 'పేదలు సాగు భూము లకు శాశ్వత హక్కు కల్పించాలని పోరాడుతుంటే జగనన్న చెవికి వినపడడం లేదా?' అని ఎద్దేవా చేశారు. ఓజిలి మండలంలో భూస్వాముల చేతిలో వందల ఎకరాలు ప్రభుత్వ భూములు ఆక్రమించి సాగు చేసుకుంటున్నా రెవెన్యూ అధికారు లకి కనబడటం లేదా ?' అని ప్రశ్నించారు. భూస్వాములకి రెవెన్యూ అధికారులు ఊడిగం చేస్తున్నారా? 'అని దుయ్య బట్టారు. ఇకనైనా పాలకపక్షం పేదలు సాగు చేసుకుంటున్న భూములకు శాశ్వత భూహక్కు కల్పించి పేదల అభివృద్ధికి దోహదపడాలని అది జరగని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భూ పోరాటం చేస్తామని పేదలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టయ్య, గురువయ్య కిష్టయ్య, ఏడు కొండలు మునిరాజా, విశ్వనాథ్ పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం..

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల సంక్షేమం లక్ష్యంగా మల్టీపర్పస్ హెల్త్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్స్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ పనిచేస్తోందని చైర్మన్ పి. పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆదివారం తిరుపతి నగర పరిధిలోని యూత్ హాస్టల్ వేదికగా జిల్లాల విభజన అనంతరం తిరుపతి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తిరుపతి జిల్లా అధ్యక్షులుగా మద్దూరు నరసింహ ప్రసాద్, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ గా జంపాల రత్నాకర్ రావు, ప్రధాన కార్యదర్శిగా సూరప రాజు కృష్ణంరాజు, కోశాధికారిగా కరణం రమేష్ బాబు, ఉపాధ్యక్షులుగా వెంకటేశులు, సంయుక్త కార్యదర్శిగా నాగార్జునసాగర్, సామాజిక మాధ్యమ కార్యదర్శిగా బాలసుబ్ర మణ్యంతో పాటూ 27 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి కె శివయ్య తెలిపారు.

మత్స్య కారుల సమైక్య సంఘం ఎన్నిక

ప్రజాశక్తి-తడ: ఆంధ్ర తమిళనాడు మత్స్యకారుల సమైక్య సంఘం కొత్తగా 10 మందితో కూడిన ప్రజాప్రతినిధుల ను ఆదివారం ఎన్నుకున్నారు. ఆంధ్ర తమిళనాడుకు సంబంధించిన మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి, అల్లర్లుజరగకుండా చిన్న చిన్న సమస్యల పరిష్కారంకు ఈ సంఘం నాయకులు మార్గదర్శకంగా వుం టుంది. సంఘం అధ్యక్షులుగా వాసు (ఆంధ్ర) , తమిళ నాడు అధ్యక్షులుగా మూర్తి, జనరల్ సెక్రెటరీ ఆంధ్రప్రదేశ్‌గా వాసు, శివలింగం జనరల్ సెక్రెటరీ తమిళనాడు, సుధాకర్ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్, వేణు వేద ముత్తు అధ్యక్షులు తమిళనాడును ఎన్నుకున్నారు. సంఘం ప్రతినిధులుగా శివకుమార్ జాయింట్ జనరల్ సెక్రెటరీ ఆంధ్ర ప్రదేశ్, ఆరయ్య జాయింట్ జనరల్ సెక్రెటరీ ఆంధ్రప్రదేశ్, బాలు జాయింట్ జనరల్ సెక్రెటరీగా ఆంధ్రప్రదేశ్, రాజేంద్ర కోశాధికారిగా ఆంధ్రప్రదేశ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తడ సర్పంచ్ ఆర్ముగం, గ్రామ మత్స్యకారులు పాల్గొన్నారు.

బాబుతోనే భవిష్యత్తు: టిడిపి

ప్రజాశక్తి - తొట్టంబేడు: చంద్రబాబు తోనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ దొ రుకుతుందని టీడీపీ రాష్ట్ర కా ర్యదర్శి గాలి చలపతి నాయుడు అ న్నారు. మండలంలోని చిట్టత్తూరు పంచా యతీలో ఆదివారం బాబు ష్యూరి టీ- భవిష్యత్తుకు గ్యారెంటీని నిర్వ హించారు. చలపతి నాయుడు మా ట్లాడుతూ టిడిపి, జనసేన నాయ కులు జగన్ ప్రభు త్వ అవినీతిని, అ న్యాయాలను ప్ర జాక్షేత్రంలో ఎం డగట్టాలని సూచిం చారు. టీడీపీ, జనసేనల ఉమ్మడి మేనిఫెస్టోను ప్ర జలకు వివరి ంచారు. ఇప్పటికే రాష్ట్ర ం రావణ కాష్టంలా మారిందని, రా మరా జ్యంగా మార్చే విధంగా మనం కృషి చేయాలని ఆకాంక్షించారు.

కార్తీక వన మహోత్సవాన్ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా గూడూరులో డిసెంబర్ 10వ తేదీన గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే కార్తీక వన మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం ఛైర్మన్ శ్యామల ఈశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఏఎంపుత్తూరులో ఆదివారం గౌడ సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. గూడూరులో ఈ ఏడాది కార్తీక వన మహోత్సవాన్ని నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. భాస్కర్ గౌడ్, నాగేశ్వరావు, ప్రభాకర్ గౌడ్, కోటి గౌడ్, చంద్రయ్య గౌడ్ పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులుగా పురుషోత్తం గౌడ్, గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా తిరుకాల పురుషోత్తం గౌడ్ ఎన్ని కయ్యారు. ఆ సంఘం ఛైర్మన్ శ్యామల ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వ హించారు. సహాయ అధ్యక్షులుగా మోహన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నారాయణ స్వామి గౌడ్, రాజశేఖర్ గౌడ్ లు నియమితులయ్యారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వమే భారత రాజ్యాంగం అన్నారు.

అన్ని వర్గాల ప్రజలకూ భరోసా: టిడిపి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రానున్న టిడిపి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు పథకాలను అందించి భరోసా కల్పిస్తామని క్లస్టర్ ఇన్‌ఛార్జి గాలి జీవరత్నం నాయుడు పేర్కొన్నారు. గ్రామంలో ఆదివారం బాబు ష్యూరటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా రాబోయే టిడిపి ప్రభుత్వంలో మహాశక్తి, ఆడబిడ్డ నిధి, అన్నదాత, యువగళం, బీసిలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్ వంటి పథకాలలో లబ్ధిదారులకు ఏయే పథకాలు అందిస్తామన్న వివరాలతో ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ రావిళ్ల మాధవ నాయుడు, బూత్ ఇన్‌చార్జ్ ముని ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోపి ఆచారి, భాస్కర్ రాజు, రామచంద్ర రాజు, కన్నన్, రవణమ్మ, చిట్టెమ్మ, ధనమ్మ, కాంచన, లక్ష్మమ్మ, మునెమ్మ పాల్గొన్నారు

IN THE COURT OF THE VIII ADDL. DISTRICT JUDGE,CHITTOOR
I.A.No.41/2023
O.S.No.13/2019

Between:
Anganti Anandamma ...Petitioner/Plaintiff
And:
Anuganti Padmamma(died) & 7 others ...Respondents/Defendants

NOTICE TO RESPONDENTS NO.5 AND 6

To
R5)Anuganti Kalavathi, Wife of Late Bandi Jeevaratnam Naidu, D/o Late Anuganti Varadaiah Naidu, r/at Bandivallavuru Village, H/o Madavaram Post,Yadamari Mandal, Chittoor District,AP
R6) Anuganti Chamundeswary, Wife of Soppa Ananda Naidu,D/o Late Anugati Varadaiah Naidu, r/at Adapagundlapalle Village,45 Kothapalli Post, Irala Mandal,Chittoor District, AP

Madams, Whereas the above petitioner filed the above I.A.No.41 of 2023 to appoint an Advocate Commission to record the evidence of PW1. The above said interlocutory application stands posted to **28-12-2023** for your notice and appearance before the said court, please be present at above **10-30 A.M** on the said date either in person or through an advocate,failing which the matter will be decided in your absence.
Hearing Date :28-12-2023.

Sd/-G.VASANTHA KUMAR
Advocate,Chittoor,Cell;94408 42465